



0

**Districts News »Anantapur »**

# సోలార్ ఖాన్

(అనంతపురం)జిల్లాకు ఎంతో మంది అధికారులు వ స్తూ... పోతూ ఉంటారు. సాధారణంగా చాలా మంది తమ విధులు వారు చూసుకుని వెళ్లిపోతారు. కొం దరు మాత్రమే ప్రజలతో పూర్తిగా మ మేకమైపోతారు. వారి బాధలు, ఇ బ్బందులు, సమస్యలు తమవిగా భావిస్తారు. చేతనైన సాయం చేయడానికి పరితపిస్తారు. ప్రజలతో విడదీయలేని బంధాన్ని ఏర్పరుచుకుంటారు. సాయం పొందిన వారెవరూ అంత త్వరగా వారిని మరచిపోరు. వారెక్కడున్నా... తమవారిగా భావిస్తారు. ఎ క్కడ ఏ చర్చ జరిగినా వారి సా యాన్ని నెమరేసుకుంటూ కితాబిస్తా రు. పైన మాట్లాడిన వారంతా జి ల్లాలో పని చేస్తున్న ఆంధ్రప్రగతి గ్రా మిణ బ్యాంకు రీజనల్ మేనేజర్ మహమ్మద్ ఖాన్ గురించి. ఎక్కడికి వెళ్లి నా... ప్రజలతో ఇట్టే కలిసిపోతున్న ఆ యనకు ఎవరు ఏ సమస్య చెప్పినా వెంటనే స్పందిస్తారు. దాని లోతుపాతుల్లోకి వెళతారు. పరిష్కార దిశగా ప్రయత్నిస్తారు.

ఇలా ఏడాది క్రితం ఓ గ్రామంలోకి వెళ్లిన ఆయనకు... మగ్గంపై సరిగ్గా కనిపించక నేత కార్మికుడు పడుతున్న ఇబ్బందిని గుర్తించా రు. 'విద్యుత్తు కోతతో మగ్గం ఆగితే... ఆదాయం పడిపోతుంది. విద్యుత్తు కోతవున్నా నేత కార్మికుడి పని ఆగిపోకుండా ఏదైనా చేస్తే బాగుంటుంద'ని ఆయనకు ఆక్షణంలో అనిపించింది. నాబార్డ్ సబ్సిడీకి బ్యాంకు రుణాన్ని జతచేసి సోలార్ ఇన్‌వర్టర్ ఏర్పాటు చేయిస్తే..? బాగుంటుందేమో..! ఆ ఆలోచన ఆయనలో మెదిలింది. అలా మొదలైన సోలార్ ఆలోచన జిల్లాలో అనేక ప్రాంతాలకు విస్తరించేలా చేసింది. వెనువెంటనే అదే గ్రామంలో మరో 120 నేత కుటుంబాలకు విస్తరింప చేశారు. నేత కార్మికుడి కంటికి ఇబ్బంది లేనివిధంగా ప్రత్యేక బ ల్బుతో పాటు ఫ్యాన్ కూడా ఏర్పాటు చేయించడంతో వారంతా విద్యుత్తుపై ఆధారపడకుండా నేతపని చేసుకుంటున్నా రు. అదనపు పనితోనెలకు మూడు చీరలు ఎక్కువ నేయగలుగుతున్నారు. విద్యుత్తు లేకున్నా... వృత్తిదారులు మెరుగైన లబ్ధిపొందగలరనే విషయాన్ని ఇతర ప్రాంతాలకు వ్యాపింప చేయసాగారు. ఓసారి రాయదుర్గం వెళ్లినప్పుడు గార్మెంట్స్ కార్మికులు విద్యుత్తుకోతతో మధ్యలో పని ఆపుచేసేవాళ్లు.

వారితో చర్చించి సోలార్ ఎనర్జీతో కుట్టుమిషన్లకు మో టార్లు అమర్చేలా చేశారు. దీంతో గా ర్మెంట్స్‌పై ఆధారపడ్డ కొన్ని కుటుంబా లు ఆటంకంలేకుండా పనిచేసుకుపోతున్నాయి. ఇదే క్రమంలో పామిడి మండలం కొండాపురంలో నైటీలు కు డుతూ బతుకుతున్న దర్జీల సమస్య ఆయన దృష్టికి వచ్చింది. అక్కడికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. కుట్టుమిషన్లకూ సబ్సిడీపై సోలార్ ఎనర్జీతో ఇన్‌వర్టర్‌లు ఏర్పాటు చేయించారు. ఆరోజు ఉదయం 9గంటలైంది. కుట్టుమిషన్ మోటారుకు సోలార్ విద్యుత్తు ఇప్పించి పనిపై మరో గ్రామం వెళ్లా రు. తిరుగు ప్రయాణంలో మ ధ్యాహ్నం ఒంటి గంటకు మళ్లీ అక్కడికి చేరుకున్నారు. సోలార్ మోటార్ ఎలా పని చేస్తోందో చూద్దామనే కు తూహలంతో ఆ ఇంటికి వెళ్లారు. ఆ ఇంటి యజమాని 149 నైటీలు కుట్టిన ట్లు ఆనందంతో ఖాన్‌తో చెప్పుకున్నా రు. కృతజ్ఞతలు తెలియజేశారు. అదే మండల పరిధిలోని ఓబులాపురం, పామిడిలో దాదాపు 200 కుటుంబాల కు ఆ తర్వాత సోలార్ విద్యుత్తు అం దించగలిగారు. తాడిపత్రిలో మరో 110 చేనేత కార్మికుల కుటుంబాలకు సౌరవిద్యుత్తు వినియోగంలోకి తె చ్చారు. వీటితో పాటు జిల్లాలోని గుడిసెలపల్లి, గంగవరం, కళ్యాణదుర్గం, దురదకుంట,శ్రీహరిపురం తదితర ప్రాంతాల్లో వెయ్యికిపైగా సోలార్ ఇన్‌వర్టర్లు ఏర్పాటు చేయించారు.

ఇదంతా ఒక ఏడాదిలో కేవలం ఖాన్ మాత్రమే సాధించిన పురోగతి. సో లార్ విద్యుత్తు యూనిట్లు మంజూరు చేయాలని ఆయనకేమీ టార్గెట్ లేదు. అలాగని అది ఆయన పనికాదు. కేవ లం బ్యాంకు రుణాలు ఇవ్వడం, తిరిగి కట్టించుకోవడం, ఇవ్వకపోతే... ఆ స్తులు వేలం వేయించి ఇచ్చిన సొమ్ము రికవరీ చేసుకోవడం. ఇదే ఆయన డ్యూటీ. ఆ ఒక్క పనితో సంతృప్తి చెం దలేదు. బ్యాంకు అధికారిగా కాకుం డా... సామాజిక బాధ్యత కలిగిన ఓ వ్యక్తిగా ఆలోచించారు. కరువు కోరల్లో చిక్కుకున్న ప్రజలకు ఏదో ఒకటి చేయాలనే తపనే ఆయనను సోలార్ ఎనర్జీవైపు దృష్టి మళ్లించేలా చేసింది.

సౌరశక్తి వినియోగంపై

గ్రామస్థుల అభిప్రాయాలు

రామగిరి మండలంలోని శ్రీహరిపురం గ్రామంలో సౌరశక్తి వినియోగంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సౌరశక్తి పరికరాలు ఏర్పాటు చేయడం, అందుకు ఏపీజీబీ అధికారులు సహకరించడం, దానికితోడు గ్రామస్థుల ఐక్యత కలిపి గ్రామమంతా సంపూర్ణ సౌరశక్తిగా గ్రామంగా మారింది. సౌరశక్తి వినియోగం గురించి వారి మాటల్లోనే...


News Paper

Read Financial News Anytime Online On
Economic Times™ Official Site!
EconomicTimes.Indiatimes.com

AdChoices